గంగమ్మ కల్యాణోత్సవానికి రావాలి

- కేటీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందించిన గంగపుత్ర సంఘం నాయకులు

కేటీఆర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న గంగపుత్ర సంఘం నాయకులు

సిరిసిల్ల టౌన్, జనవరి 22: సిరిసిల్లలో ఈ నెల 29న జరిగే గంగమ్మ కల్యాణోత్సవానికి రావాలని గంగపుత్ర సంఘం నాయకులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆహ్వాన పత్రికను కేటీఆర్‌కు అందించారు. అలాగే, రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ముషిరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, తదితరులను కలిసి కల్యాణానికి ఆహ్వానించారు. ఇక్కడ సిరిసిల్ల గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ముడారి రాజు, కార్యదర్శి గడప లక్ష్మణ్, వంగల రాజనర్సు, వంగళ నరేశ్, గడప చింటూ, గడప భాస్కర్, కూర శ్రీధర్, గడప ప్రవీణ్,తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

బోయినపల్లి, జనవరి 22: బోయినపల్లి మాడల్ స్కూల్ విద్యార్థిని కే లహరి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రఘునాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల సిరిసిల్ల గీతానగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లిష్ ఒలింపియాడ్ జిల్లాస్థాయి పోటీలు నిర్వహించింది. అందులో బోయినపల్లి ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కే లహరి ద్వితీయ స్థానంలో నిలిచి మెమెంటో రూ.500 నగదు గెలుచుకున్నారు. విద్యార్థినిని ప్రిన్సిపాల్ రఘునాథ్, వైస్ ప్రిన్సిపల్ ప్రదీప్, టీచర్ కటుకం రాజు తిరుమల్ సిబ్బంది అభినందించారు.

అత్యవసరంలో ప్రాథమిక చికిత్సపై అవగాహన

ఇల్లంతకుంట, జనవరి 22 : అత్యవసర సమయంలో ప్రాథమిక చికిత్స, సీపీఆర్‌పై పలువురికి ఎస్ఐ కదిరె శ్రీకాంత్‌గౌడ్ అవగాహన కల్పించారు. బుధవారం మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్, హోటల్స్, పంచర్ షాపుల నిర్వాహకులకు సీపీఆర్‌పై, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది, తదతరులున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ జొనకంటి శ్రీధర్, S/o. సత్తయ్య, R/o. గొల్లపల్లి గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించమన్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం దీని యొక్క విస్తీర్ణం: 153.67 చ॥గ॥ దీని సర్వే నెం: 396a/d, (H.No. 12-47/7 ఇంటి దగ్గర) గొల్లపల్లి గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో కల దానిని నాక్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబందించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో. ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని దృవీకరించబడును.

తేది: 22-01-2025 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నిజామాబాద్‌లో పోలీస్ మీ కోసం

కోనరావుపేట, జనవరి 22: మండలంలోని నిజామాబాద్ గ్రామంలో పోలీస్ మీ కోసం కార్యక్రమాన్ని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి, హెల్మెట్ వాడకంతోపాటు పలు అంశాలపై అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని సూచించారు. ఇక్కడ సిబ్బంది ఉన్నారు.

రిటైర్మెంట్ వయసు పెంపు ఆలోచన విరమించుకోవాలి

కోనరావుపేట, జనవరి 22: ఉద్యోగ విరమణ వయస్సు పెంచాలనే ప్రభుత్వ యోచన సరికాదని, ఆ ప్రతిపాదనను విరమించుకుని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి సంఘాలతో చర్చించి, బకాయి పడిన నాలుగు వాయిదాల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఉపాధ్యక్షుడు గుండమేని మహేందర్‌రావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మ్యాక వెంకటేశం, గాలిపెల్లి సంతోష్ తదితరులున్నారు.

చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు నిందితులకు జైలు

ముస్తాబాద్, జనవరి 22 : వృద్ధురాలిని దారి అడుగుతూ మెడలోని బంగారు గొలుసు దొంగిలించిన ఇద్దరు నిందితులకు సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ 13 నెలల జైలు శిక్షతో, రూ.200 జరిమానా విధించినట్లు ముస్తాబద్ ఎస్ఐ గణేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన బొప్ప మల్లవ్వ తన ఇంటి ఎదుట కూర్చొని ఉండగా, ద్విచక్రవాహనంపై వచ్చిన మ్యాన శివ, కూరపాటి నరేశ్ రామలక్ష్మణపల్లెకు వెళ్లే దారి అడుగుతూ, మెడలోని బంగారు పుస్తెల తాడు తెంపుకొని పోయారన్నారు. బొప్ప దేవరాజు ఫిర్యాదు మేరకు, అప్పటి ఎస్ఐ ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించి చార్జిషీట్ దాఖలు చేయగా, న్యాయమూర్తి ప్రవీణ్ ఇద్దరు నిందుతులకు 13 నెలల జైలు శిక్ష, రూ.200 జరిమానా విధించినట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు.

ఇంగ్లిష్ ఒలింపియాడ్‌లో ప్రతిభ

ముస్తాబాద్, జనవరి 22 : జిల్లా స్థాయిలో జరిగిన ఇంగ్లిష్ ఒలింపియాడ్ పోటీలో ఆవునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ విద్యార్థి రేగుల సాహితి ప్రథమ స్థానంలో నిలిచింది. బుధవారం డీఈవో జగన్మోహన్ రెడ్డి నగదు బహుమతి, మెమెంటోను విద్యార్థినికి అందించి అభినందించారు. ఇక్కడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట లక్ష్మణ్, గైడ్ టీచర్ ఆడెపు గణేశ్, మాజీ సర్పంచ్ బద్దికల్యాణి భానుచందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య, మాజీ ఎంపీటీసీ సొల్ల లలిత, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశం, వీడీసీ చైర్మన్ రవి, తదితరులున్నారు.

ఆరోగ్య ఉప కేంద్రాల తనిఖీ

కోనరావుపేట, జనవరి 22: మండలంలోని కొలనూర్, ధర్మారం గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలను జిల్లా వైద్యాధికారి రజిత తనిఖీ చేశారు. ముందుగా కేంద్రంలో నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు. ఇక్కడ మండల వైద్యాధికారి వేణుమాధవ్, వైద్యులు సురేశ్‌కుమార్, ఎంహో కృష్ణమూర్తి, సీహెచ్‌వో బాలచందర్, తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.

NT-327009-All

CHANGE OF NAME

★ Pogula Kavya Sri, D/o Balaraju (Old Name), H.No. 6-79/2A, Thangallapally village & mandal, Rajanna Sircilla Dist., my Name was changed to "Vaddepelli Jyothi, D/o. Balaraju (New Name)

NTK-337495

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

గ్రామ సభల్లో లొల్లి లొల్లి

- రెండో రోజూ రసాభాసగా సమావేశాలు
- లిస్ట్‌లో పేర్లు లేకపోవడంతో గ్రామస్తుల ఆగ్రహం
- ఎక్కడికక్కడ అధికారుల నిలదీత

నాలుగు కొత్త పథకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టిన గ్రామ, వార్డులు సభల్లో బుధవారం రెండోరోజు సైతం గందరగోళంగా జరిగాయి. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతుభరోసా పథకాల కోసం ఎంపిక చేసిన జాబితాలో తమ పేర్లు లేకవపోవడంతో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. తామెందుకు పథకాలకు అర్హులం కాదని ప్రశ్నించారు. ఈ సర్వే ఏ విధంగా చేశారని మండిపడ్డారు. దీంతో గ్రామసభలు రసాభాసగా మారాయి. జాబితాల్లో పేర్లు రానివారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెప్పడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకెన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలంటూ అసహనం వ్యక్తం చేశారు.

కోనరావుపేట : ధర్మారం గ్రామ సభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

రాజన్న సిరిసిల్ల, జనవరి 22 (నమస్తే తెలంగాణ) /ఇల్లంతకుంట/ఇల్లంతకుంట రూరల్/చందుర్తి/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్/బోయినపల్లి : జిల్లాలో రెండోరోజు నిర్వహించిన గ్రామసభలు రసాభాసగా మారాయి. అన్ని గ్రామ సభలు పోలీసు బందోబస్తు మధ్య జరిగాయి. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితాల్లో తమ పేర్లు లేకపోవడంపై ప్రజలు అధికారులను నిలదీస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుంటే జాబితాలో ఎందుకు తమ పేర్లు రాలేదంటూ మండి పడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలంటూ సూచించిన అధికారులతో వాగ్వాదానికి దిగారు. ప్రజాపాలన పేరు చెప్పి తీసుకున్న దరఖాస్తులు ఎక్కడ పారేశారంటూ ప్రశ్నించారు.

ముస్తాబాద్ : ఆవునూర్‌లో జరిగిన గ్రామ సభలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

ఇల్లంతకుంట మండలం దాచారం, పెద్దలింగాపూర్ గ్రామంలో రేషన్, ఇండ్ల లబ్ధిదారులందరికీ పథకాలు వర్తింపజేయాలని, ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి హామీలో లేని రైతుకూలీలకు రూ.12 వేలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పలు గ్రామ సభల్లో అధికారులు ప్రొటోకాల్ పాటించలేదంటూ విమర్శలు వెల్లువెత్తాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫొటో పెట్టలేదంటూ చందుర్తి మండలం నర్సింగాపూర్‌లో బీజేపీ కార్యకర్తలు గ్రామ సభను బహిష్కరించారు. గ్రామ సభలు పోలీసుల పహారా మధ్య నిర్వహించడం దేనికంటూ ముస్తాబాద్ మండలం ఆవునూరులో బీజేపీ కార్యకర్త క్రాంతి నిలదీశాడు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామ సభలో సింగిల్ విండో చైర్మన్ బండి దేవదాస్‌ను ఆహ్వానించక పోవడంపై గ్రామస్తులు నిరసన తెలిపారు. వీర్నపల్లి మండలంలోని భూక్యా తండా, బావుసింగ్ నాయక్ తండా, మద్దిమల్ల తండా, వన్‌పల్లి, కంచర్ల, ఎర్రగడ్డ తండాలో ఇళ్లు, రేషన్ కార్డుల జాబితాలో అనర్హుల పేర్లున్నాయంటూ కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. బోయినపల్లి మండలంలోని అనంతపల్లి, జగ్గరావుపల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభల్లో అధికారులను రైతులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా రైతులు రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వడం లేదని, అర్హులని జాబితలో చేర్చడం లేదని అధికారులను నిలదీశారు. అనంతపల్లిలో తహసీల్దార్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అర్జీలు నిరంతర ప్రక్రియ : కలెక్టర్

రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీదారులు ఇబ్బంది పడవద్దని అది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. బుధవారం ఎల్లారెడ్డిపేట మండలం పదిరలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం మంజూరైన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లే అంతిమం కాదని రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రాగట్లపల్లిలో ఐదు నిమిషాల్లో గ్రామ సభను పూర్తి చేసుకుని అధికారులు వెళ్లిపోయారని, గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. అనర్హులకు రేషన్‌కార్డులు మంజూరై నిజమైన అర్హులకు మొండిచేయి చూపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రుద్రంగి గ్రామ సభలో మాట్లాడుతున్న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు చేస్తాం

- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

రుద్రంగి, జనవరి 22: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రుద్రంగి మండల కేంద్రంలో గ్రామ సభ నిర్వహించగా, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంతి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనవరి 26న ప్రారంభించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్‌కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఎమ్మెల్యే సొంత ఊరు కాబట్టి ఇక్కడ వంద శాతం అర్హులకు మొదటి దఫాలోనే ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. అనంతరం వారు కలిగోట-సూరమ్మ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎమ్మెల్యేలు కవ్వంపెల్లి సత్యనారాయణ, మేడిపెల్లి సత్యం, రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చెర్మన్ మానాల మోహన్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, తదితరులు పాల్గొన్నారు.

జాబితాలో నా పేరెందుకు లేదు

- సిరిసిల్లలోని 21వ వార్డులో అధికారులను ప్రశ్నించిన మహిళ

సిరిసిల్లలోని 21వ వార్డులో వార్డు అధికారులను ప్రశ్నిస్తున్న మహిళ

సిరిసిల్ల టౌన్, జనవరి 22 : 'మీరు ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో నా పేరెందుకు లేదు.. అధికారులు మా ఇంటికొచ్చి సర్వే చేసుకుని పోయింద్రు. ఇయ్యాళ చూస్తే నా పేరు లేదని చెప్తున్నారు.. ప్రభుత్వం పేదోళ్లకు న్యాయం చేయదా'.. అంటూ సిరిసిల్లలోని 21వ వార్డులో బుధవారం నిర్వహించిన వార్డు సభలో సయ్యద్ సహిద అనే మహిళ సభ నిర్వహిస్తున్న అధికారులను ప్రశ్నించింది. గిట్లా అయితే రేపు మా ఇంటికి ఓటు వేయమని ఏ పార్టీ వాళ్లు రావొద్దని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో అక్కడే ఉన్న అధికారులు ఈ జాబితాయే ఫైనల్ కాదని రెండో జాబితా ఉంటుందని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

'ప్రజాపాలన కాదు కాలయాపన'

చందుర్తి, జనవరి 22: కొన్ని నెలలుగా ప్రజా పాలన దరఖాస్తులో భాగంగా లబ్ధిదారుల డాటాను సేకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బైరగోని రమేశ్ ఆరోపించారు. చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ గ్రామ సభలో ఆయన పలు అంశాలపై అధికారులను నిలదీశారు. రైతు భరోసా కింద ఎంత మందికి ఎంత మొత్తంలో ఇస్తున్నారో చెప్పాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు సంబంధించి రేషన్ కార్డులు డాటా ఆన్‌లైన్‌లో ఉండగా, వాటిని గ్రామ సభలో చదివివినిపించడం విడ్డూరమన్నారు. మరోసారి ప్రజలను మభ్యపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు గమనిస్తున్నారని,రానున్న రోజుల్లో సరైన రీతిలో బుద్ధి చెబుతారన్నారు.

సభలో అధికారులను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బైరగోని రమేశ్

అయోమయం.. గందరగోళం

- సర్కారు తీరుపై ప్రజల మండిపాటు

కోనరావుపేట, జనవరి 22: మండలంలో కనగర్తి, రామన్నపేట, నిమ్మపల్లి, కమ్మరిపేట తండా, వట్టిమల్ల గొల్లపల్లి, మల్కపేట, ధర్మారం, శివంగాళపల్లి గ్రామాల్లో ప్రభుత్వం గ్రామ సభలను ఏర్పాటు చేయగా గందరగోళం నెలకొంది. గ్రామ సభలకు వచ్చిన అధికారులను జాబితాలో తమ పేర్లు ఎందుకు లేవని ప్రశ్నించారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, రైతు ఆత్మీయ భరోసా పథకాల జాబితాలో కాంగ్రెస్ నాయకుల పేర్లు మాత్రమే వచ్చాయని దుయ్యబట్టారు. ఏ ప్రతిపాదికన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారో అధికారులను నిలదీశారు. పథకాలు వస్తే అందరికీ ఇవ్వాలి లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పలువురి గ్రామస్తులు హెచ్చరించారు. అలాగే గ్రామసభలో జాబితాలో లబ్ధిదారుల పేర్లు లేని వారు అధికారులను అడిగితే పోలీసు పహారా మధ్య వారిని పక్కకు పంపించారు. కనగర్తి గ్రామంలో ఉదయం 9గంటలకు ప్రారంభించాల్సిన గ్రామసభ 10 గంటలకు కూడా ప్రారంభం కాలేదు. దీంతో ప్రజలు చాలాసేపు నిరీక్షించారు. ఆ తర్వాత జరిగిన గ్రామసభకు పెద్దసంఖ్యలో ప్రజలు తరలిరాగా, అధికారులను బీఆర్ఎస్, సీపీఎం, బీజేపీ నేతలు నిలదీశారు. దీంతో అధికారులు సమాధానాలు చెప్పకుండానే వెనుదిరిగారు. అలాగే మల్కపేట గ్రామంలో అధికారులు సమాధానాలు చెప్పకపోగా ఎక్కువగా మాట్లాడితే కేసులు పెడతామని హెచ్చరించారు.

కోనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో అధికారులను నిలదీస్తున్న సీపీఎం జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి

పథకాలు అందరికీ వర్తింపజేస్తాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తింజేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. నిమ్మపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభకు ప్రభుత్వ విప్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామసభల్లో దరఖాస్తు చేస్తుకున్న వారికి సంక్షేమ ఫలాలు అందిస్తామని వెల్లడించారు. ఇక్కడ తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్ రావు, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్
- క్యూఆర్ కోడ్ అభయ యాప్ ఆవిష్కరణ

రాజన్న సిరిసిల్ల, జనవరి 22 (నమస్తే తెలంగాణ) : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ఆటోలో సురక్షిత, భద్రతపై ప్రయాణికులకు నమ్మకం కలిగేలా మెలగాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో మైఆటోఈస్ సేఫ్ పేరుతో అభయ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆటోలో ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనల నేపథ్యంలో ఆటోల లొకేషన్ తెలిపే కొత్త అభయ యాప్, క్యూ ఆర్ కోడ్‌ను అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఫేజ్‌వన్‌లో 400 ఆటోలు, ఫేజ్ టూలో 800 ఆటోలకు క్యూర్ కోడ్‌తో అనుసంధానించినట్లు తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్లందరికీ రూ.50 ప్రీమియంతో రూ.లక్ష ప్రమాద బీమా సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. ఆటోలో ప్రయాణించే సమయంలో ఏదైనా అనుకోని పరిస్థితి ఎదురైనప్పుడు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన వెంటనే డ్రైవర్ ఫొటో, వాహన వివరాలు వస్తాయన్నారు. స్కాన్ చేసిన వ్యక్తి ఫోన్ నంబర్ యాప్‌లో ఎంట్రీ చేసి ట్రేస్‌ద లొకేషన్ అని ఎంట్రీ చేయడంతోనే ఎమర్జన్సీ కాల్, ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్ వస్తుందని తెలిపారు. దీంతో ఆటో లొకేషన్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంకు వెళ్తుందన్నారు. పోలీస్ సిబ్బంది ఆటోలో ప్రయాణించే వారిని రక్షించే చర్యలు తీసుకుంటారన్నారు. గతంలో ఆటోడ్రైవర్ ఏదైనా కేసులో ఇరుక్కుంటే దిస్ ఆటో నాట్ సేఫ్ అనే రెడ్ సిగ్నల్ చూపిస్తుందని తెలిపారు. ఈ క్యూఆర్ కోడ్ వల్ల ప్రయాణికులకు సేఫ్‌గా ఉంటుందన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వాములు కావాలని, పరిమితికి మంచి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐలు రాజు, రమేశ్, అభయ యాప్ సృష్టికర్త అభిచరన్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

అభయ యాప్, క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ఉచిత వైద్య శిబిరం

గంభీరావుపేట, జనవరి 22: మండలంలోని సముద్రలింగాపూర్‌లో బుధవారం కరీంనగర్ ప్రతిమ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రెడ్డి సంఘ భవనంలో ఏర్పాటు చేసుకున్న శిబిరాన్ని ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయలక్ష్మి ప్రారంభించారు. గ్రామస్తులకు ప్రతిమ వైద్యులు పలు రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో నేతలు కొమిరిశెట్టి తిరుపతి, అంజిరెడ్డి, భూమరాజం, నాగభూషణం, వైద్య సిబ్బంది, గ్రామస్తులున్నారు.

108లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం

రుద్రంగి, జనవరి 22: పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళ అంబులెన్స్‌లో దవాఖానకు తీసుకెళ్తుండగా మార్గంమధ్యలో ప్రసవించింది. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గర్భిణి సూర శృతి (21)కి మంగళవారం రాత్రి సమయంలో పురిటి నొప్పులు వచ్చాయి. కుటుంబ సభ్యులు 108కి సమాచారమిచ్చారు. దవాఖానకు తీసుకెళ్తుండగా మార్గంమధ్యలో శృతికి నొప్పులు అధికం కావడంతో ఈఎన్‌టీ గణేశ్‌నాయక్, పైలట్ మహేశ్, ఆశ కార్యకర్త లక్ష్మీతోకలిసి అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం చేశారు. శృతి మగ బిడ్డకు జన్మనివ్వగా తల్లీ, బిడ్డ క్షేమంగా ఉన్నారని, వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించామని సిబ్బంది తెలిపారు.

ఎస్ఎఫ్ఐ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ, జనవరి 22 : వేములవాడ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ 4వ మహాసభ కరపత్రాలను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారం ప్రశాంత్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 5, 6 తేదీల్లో అట్టహాసంగా రెండ్రోజులపాటు జిల్లా కేంద్రంలో జరుగనున్నాయని పేర్కొన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, ల్యాబ్స్‌కి నిధులు కేటాయించాలని, అన్ని గ్రామాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు.

మున్నూరుకాపు యువజన విభాగం రాష్